GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 05-09-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# కరెంట్ లేదు.. క్లారిటీ లేదు..!!



## కరెంట్ పోయింది.. అధికారుల జవాబు కూడా పోయింది

### కరెంట్ కోతలపై అడిగితే.. "నాకేం తెలియదు" అంటూ ఏఈ సమాధానం

### కరెంట్ కష్టాలపై ఏఈడీ సమాధానం.. "హైదరాబాద్ నుంచి కట్"



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో తరచూ విద్యుత్ కోతలు ఏర్పడుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎప్పుడు విద్యుత్ సరఫరా ఉంటుందో.. ఎప్పుడు నిలిచిపోతుందో తెలియని పరిస్థితి నెలకొంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతుండటంతో గృహ వినియోగదారులు, వ్యాపారులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు.

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి

మిగతా 2లో

**కాటారం**

**ఏఈడీని వివరణ కోరగా..**

మహాదేవపూర్ మండలంలో విద్యుత్ కోతలకు కారణం ఏమిటని కాటారం ఏఈడీని వివరణ కోరగా.. "హైదరాబాద్ నుంచి కట్ అయింది" అంటూ సమాధానం ఇచ్చినట్లు సమాచారం. అయితే విద్యుత్ సరఫరా ఎందుకు నిలిచిపోయింది? ఎప్పుడు పునరుద్ధరిస్తారు? సాంకేతిక సమస్య ఏమిటి? అనే అంశాలపై స్పష్టత లేకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కరెంట్ కోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. కారణం ఎవరిది? బాధ్యత ఎవరిది? అనే ప్రశ్నలు మహాదేవపూర్ మండల ప్రజల్లో వినిపిస్తున్నాయి. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజే ఏ)జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సయ్యద్ ఖాసీం



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా షేక్ సయ్యద్ ఖాసీం( అక్షిత దిన పత్రిక బ్యూరో చీఫ్ ) నియమితులయ్యారు. టీజేఏ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా టీజేఏ జిల్లా అధ్యక్షులు జి నాగ స్వామి నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ ఖాసీం మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) యూనియన్ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి జిల్లా బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు నాగ స్వామికి టీజేఏ రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# గోపాలుడి పండుగకు పల్లె పరవశం..!!



- శివాకేశవాలయంలో భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు
- రాధాకృష్ణుల వేషధారణలో చిన్నారుల సందడి
- ఉట్టి కొట్టడంలో యువత ఉత్సాహం

6లో

# నేడు టీడబ్ల్యూజేఎఫ్ పాదయాత్ర విజయోత్సవ సభ

- ఇండ్ల స్థలాల సాధనే లక్ష్యంగా ఖమ్మంలో నేడు యాత్ర
- అర్బన్ తహశీల్దారు ఆఫీస్ నుంచి రఘునాథపాలెం వరకూ
- జర్నలిస్టులు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున తరలాలి: టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి పిలుపు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఇండ్ల స్థలాల సాధనే లక్ష్యంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ( టీడబ్ల్యూజేఎఫ్, హెచ్-2843) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర శనివారం ఖమ్మం నియోజకవర్గంలో ముగుస్తుందని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల మండల కేంద్రాల్లో నిర్వహించిన పాదయాత్ర విజయవంతం అయిన నేపథ్యంలో ఖమ్మం వైరా రోడ్డులోని ఎస్ ఆర్ గార్డెన్ పార్కింగ్ స్థలంలో విజయోత్సవ సభను శనివారం మధ్యాహ్నం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. చివరిరోజు పాదయాత్ర షెడ్యూల్ తో పాటు ముగింపు సభను విజయవంతం చేయాల్సిందిగా శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. చివరి రోజు పాదయాత్రలో భాగంగా ముందుగా జడ్పీ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఉదయం 9 గంటలకు అర్బన్ తహశీల్దార్ కు వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. అక్కడి నుంచి కాల్వవొడ్డు, రైల్వే ఓవర్ బ్రిడ్జి మీదుగా మయూరిసెంటర్లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం బస్ డిపో రోడ్డు, రాపర్తి నగర్, కొత్త బస్టాండ్ మీదుగా పాదయాత్ర సాగుతుందని వివరించారు. ఎన్టీఆర్ సర్కిల్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఇల్లందు రోడ్ లో ఉన్న రఘునాథపాలెం తహశీల్దార్ కార్యాలయం వరకూ యాత్ర సాగుతుందని పేర్కొన్నారు. అక్కడి నుంచి ర్యాలీగా ఎస్ఆర్ గార్డెన్ కు చేరుకుని మధ్యాహ్నం 12 గంటల తర్వాత పార్కింగ్ స్థలంలో విజయోత్సవ సభ కొనసాగుతుందని తెలిపారు. ఈ సభకు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నేతలు, యూనియన్ రాష్ట్ర , జిల్లా నాయకత్వం హాజరయ్యే సభకు యూనియన్ లకు అతీతంగా జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.

# కరెంట్ లేదు.. క్లారిటీ లేదు..!!

మండలంలో తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోవడానికి అసలు కారణం ఏమిటన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. విద్యుత్ లైన్లలో సాంకేతిక సమస్యా? ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యా? లేక నిర్వహణ లోపమా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.

**ఏఈని వివరణ కోరగా.. "నాకేం తెలియదు"**

విద్యుత్ కోతలపై మహాదేవపూర్ ఏఈని ఫోన్ ద్వారా వివరణ కోరగా "నాకు ఏమీ తెలియదు" అంటూ సమాధానం ఇచ్చినట్లు సమాచారం. అయితే ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యపై సంబంధిత అధికారి నుంచి స్పష్టమైన సమాచారం లేకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు విద్యుత్ సరఫరాలో అంతరాయాలకు కారణాలను అధికారులు స్పష్టంగా వెల్లడించాలని, సమస్య పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. విద్యుత్ కోతలపై ఉన్నతాధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి, మహాదేవపూర్ మండలంలోని అన్ని గ్రామాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ముక్కోటి ఉత్సవాలలోపు ఉత్తర ద్వారా పనులు పూర్తిచేయాలి.

**భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న మంత్రి పొంగులేటి.**

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 04 :** భద్రాద్రి జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని శుక్రవారం తెలంగాణ రెవిన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం, పినపాక, అశ్వారావుపేట ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ లతో కలసి శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దేవాలయానికి చేరుకున్నారు. మంత్రి పొంగులేటిని భద్రాచలం ఐటీడీఏ పీ.ఓ రాహుల్, ఆలయ ఈ.ఓ దామోదర్, తహసీల్దార్ రవి కుమార్, ఆలయ అధికారులు, అర్చకులు, ఘనస్వాగతం పలికారు. వేద పండితులు వేదాశీర్వచనం అందించగా, మంత్రి పొంగులేటి సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేసి ఆశీర్వదించారు. అనంతరం దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పున నిర్మాణ పనులను మంత్రి పొంగులేటి క్షుణ్ణంగా పరిశీలించారు. చిత్రకూట మండపం పరిసరాలను,గోశాల ప్రాంతాన్నీ,అన్నదాన సత్రం,విస్తా కాంప్లెక్స్, శివాలయానికి వెళ్లే మార్గం, ఉత్తర ద్వార దర్శనం, రామాలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు మాడవీధులను, పరిసర ప్రాంత అభివృద్ధి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అభివృద్ధికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్స్ ను, ఆర్కిటెక్చర్లను సకాలంలో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ఆదేశించారు. ఈ ఏడాది డిసెంబర్ నెలలో జరిగే ముక్కోటి ఉత్సవాలలోపు ఉత్తర ద్వారా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, వచ్చే ఏడాది ఏప్రిల్ లో జరగనున్న శ్రీరామనవమి ఉత్సవాలలోపు అన్ని పనులు పూర్తయ్యాలా చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. అదేవిధంగా వచ్చే ఏడాది 2027 జూన్ - జులై నెలలో జరిగే గోదావరి పుష్కరాల ప్రారంభంలోపు గోదావరి పరివాహక ప్రాంతంలో గల గోదావరి ఘాట్లు నిర్మాణాలు అభివృద్ధి పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.రు. 276 కోట్ల నిధులు ఆలయ పరిసరాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి పొంగులేటి తెలిపారు. భద్రాచలం ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి వెంట వివిధ శాఖల అధికారులు,ఆలయ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






# రేషన్ బియ్యం అక్రమ రవాణా నిందితుల అరెస్ట్

**170 క్వింటాల్ ల రేషన్ బియ్యం స్వాధీనం**

**క్రైమ్ మిర్రర్ ,హుజూర్ నగర్ :** రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్నటువంటి ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాదవరాయనిగూడెం గ్రామానికి చెందినటువంటి రేషన్ షాప్ డీలర్ అయిన షేక్ బాషా, మఠంపల్లి మండలం రామచంద్రపురం గ్రామానికి చెందినటువంటి అంగోతు బాబు ఇరువురు కలిసి అక్రమంగా రేషన్ బియ్యాన్ని హుజూర్నగర్ పరిసర ప్రాంతాల్లో రేషన్ కార్డు ఉన్న వ్యక్తుల నుండి కొనుగోలు చేసి ఎక్కువ మొత్తంలో జమ చేసి వాటిని ఆంధ్ర తరలించు క్రమంలో తేదీ 02.09.2026 రోజు మధ్యాహ్నం సమయంలో ఏపీ-24టీబీ-3479 నెంబర్ గల లారీలో 340 బస్తాలు అనగా 170 క్వింటల్ తరలించుటకు ప్రయత్నించగా హుజూర్నగర్ సివిల్ సప్లై ఆర్ఐ గిరి ప్రసాద్ తెలుసుకొని వారిపై ధరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి అట్టి నేరస్తులను శుక్రవారం హుజూర్నగర్ ఎస్ఐ నరేష్ అరెస్టు చేసి రేమండ్ కు తరలించారు.

# గోపాలుడి పండుగకు పల్లె పరవశం

- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి
- ఉట్టి కొట్టడంలో యాదవ యువత ఉత్సాహం

**క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:** యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, స్థానిక ఎస్ఐ సీత పాండు హాజరై ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం భక్తులకు ఎంతో పవిత్రమైనదని, శ్రీకృష్ణుని లీలలను స్మరించుకుంటూ భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు బచ్చునగోని గాలయ్య, యాదవ సంఘం నాయకులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## కేటీఆర్ చేతుల మీదుగా గోలి శ్రీనివాస్ రెడ్డి నిర్మించిన నూతన పాట ఆవిష్కరణ

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి నిర్మాతగా రూపొందించిన నూతన పాటను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి.. కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన పాటకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సింగం విజయ్ గౌడ్ రచనలో, గోలి శ్రీనివాస్ రెడ్డి నిర్మాతగా రూపొందిన ఈ పాటను కేటీఆర్ ఆవిష్కరించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా కేటీఆర్ పాట బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలను ఆకట్టుకునేలా పాటను రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. గోలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రూపొందిన ఈ నూతన పాట ఆవిష్కరణ కార్యక్రమానికి పలువురు నాయకులు హాజరై ఆయనకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, జిల్లా నాయకులు నాగులు నాయక్, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, తలకొండపల్లి వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్, సర్పంచ్ జల్లెల్ల కృష్ణ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## సూరసముద్రం చెరువును పరిశుభ్రంగా కాపాడుకోవాలి

**-ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** ఆమనగల్ పట్టణంలోని సూరసముద్రం చెరువును మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మొక్తల వెంకటయ్య, యనుమల రమేష్, ఎర్రవోలు మహేష్, మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి శుక్రవారం సందర్శించారు. చెరువులోకి చేరుతున్న చెత్తాచెదారం, వ్యర్థాలను పరిశీలించి, మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ మాట్లాడుతూ.. ఆమనగల్ పట్టణానికి ఎంతో ప్రాధాన్యత కలిగిన సూరసముద్రం చెరువును పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. 'మన ఊరు--మన చెరువు' అనే భావనతో ప్రజలు ముందుకు వచ్చి చెరువును కాపాడుకోవాలని కోరారు. చెరువులో చికెన్, మటన్, చేపల వ్యర్థాలు, ఆసుపత్రులకు సంబంధించిన సిరంజీలు, పగిలిన గాజులు, గాజు ముక్కలు, పాత బట్టలు తదితర వ్యర్థాలను ప్రజలే పడేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యర్థాలను చెరువులో వేయకుండా మున్సిపాలిటీకి సహకరించాలని సూచించారు. ప్రతి ఇంటి వద్దకు వచ్చే మున్సిపల్ చెత్త సేకరణ ఆటోలకు తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చెరువులో చెత్త వేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. పట్టణ పరిశుభ్రత, చెరువు పరిరక్షణ విషయంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తే ఆమనగల్ పట్టణాన్ని మరింత పరిశుభ్రంగా తీర్చిదిద్దవచ్చని పత్య నాయక్ పేర్కొన్నారు.



# వెయ్యి రోజులు గడిచినా.. హామీలకు మోక్షమెప్పుడు?

**ఆరు గ్యారెంటీల అమలుపై బీఆర్ఎస్ పోరుబాట..**

**కడ్తాల్‌లో హైదరాబాద్ - శ్రీశైలం ప్రధాన రహదారిపై వంటావార్పు**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన నేపథ్యంలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీల అమలుపై రాజకీయ వేడి మళ్లీ రాజుకుంది. హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో శుక్రవారం మూడో రోజు హైదరాబాద్ - శ్రీశైలం ప్రధాన రహదారిపై వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు పూర్తయినా.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఇంకా అనేక అంశాలు పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ముఖ్యంగా ఆరు గ్యారెంటీలను ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. హామీల అమలులో జాప్యం కారణంగా వివిధ వర్గాల ప్రజల్లో అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. వెయ్యి రోజుల పాలనను ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం పరంగా విజయంగా చెప్పుకుంటున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఎన్నికల హామీల అమలుపై నెలకొన్న ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన



అవసరం ఉందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ చేపడుతున్న నిరసన కార్యక్రమాలు ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడి పెంచే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ.. వాటి అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయడమే లక్ష్యంగా ఆ పార్టీ నిరసనలను కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా కడ్తాల్‌లో నిర్వహించిన వంటావార్పు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ తీరుపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు ప్రజల తరపున తమ పోరాటం కొనసాగుతుందని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టత

**అర్చకులు జోషి శేషాద్రి రావు**

**దోమ (క్రైమ్ మిర్రర్) :** దోమ మండల కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. గోపికల వేషధారణలో చిన్నారులు చాలా చూడముచ్చటగా ఇమిడికృతమయ్యారు. దేశవ్యాప్తంగా భక్తుల హృదయాలను ఆనందంతో నింపే పండుగల్లో ఒకటి శ్రీకృష్ణ జన్మాష్టమి. ఈ రోజు అంటే భక్తులకి అంతులేని ఉత్సాహం, ఆలయాలకి ఆధ్యాత్మిక వాతావరణం, వీధులకి పండుగ శోభ. కృష్ణుడు అవతరించిన ఈ పవిత్ర దినాన్ని ప్రతి ఇంట్లోనూ, ప్రతి వీధిలోనూ ఘనంగా జరుపుకుంటారు. శ్రీకృష్ణ జన్మాష్టమి గురించి అర్చకులు జోషి శేషాద్రి మాట్లాడుతూ.. కృష్ణాష్టమి అంటే జన్మాష్టమి అనేది దేవదేవుడైన శ్రీకృష్ణుడు తన దివ్య ధామం నుండి భూమిపై అవతరించిన పవిత్రమైన రోజు. ఈ పండుగను శ్రావణ మాసంలోని కృష్ణ పక్ష అష్టమి నాడు జరుపుకుంటారు. భగవంతుని అలౌకికమైన ఆవిర్భావం, దివ్య లీలలను అర్థం చేసుకోవడం ద్వారా జీవులు ముక్తిని పొంది, భగవద్ధామాన్ని చేరగలరని భగవద్గీత బోధిస్తోంది. శ్రీ కృష్ణుడి జననం మానవ జీవిత సార్థకతకు అవసరమైన అనేక వరాలను లోకానికి అందించింది. మధుర లోని కంసుని కారాగారంలో దేవకీ వసుదేవులకు చతుర్భుజ విష్ణువుగా అవతరించటం, ఆపై సామాన్య బాలకుడిగా రూపాంతరం చెందటం, పసిపిల్లాడిగానే అనేక అసురులను మట్టుపెట్టడం,



చిటికెన వ్రేలుతో గోవర్ధన గిరిని ఎత్తి పట్టడం తదితర అసాధారణమైన లీలలన్నీ శ్రీకృష్ణుని దివ్యత్వాన్ని చాటిచెబుతున్నవే అని తెలిపారు.

**జన్మాష్టమిని ఎలా ఆచరించాలి**

కృష్ణాష్టమి నాడు భక్తులు అర్ధరాత్రి వరకు ఉపవాసం ఉంటారు. ఆరోగ్యం సహకరించనివారు పండ్లు, పాలు వంటి అనుకల్ప ప్రసాదం తీసుకోవచ్చు. మీకు సమీపంలోని శ్రీకృష్ణుని దేవాలయాన్ని సందర్శించి శ్రీకృష్ణుని సేవల్లో పాల్గొనండి. ముఖ్యంగా, ఆ రోజు హరే కృష్ణ మహామంత్రాన్ని జపించడం (కనీసం 108 సార్లు) చాలా శ్రేష్ఠం. పలు కారణాల రీత్యా దేవాలయానికి వెళ్లలేని భక్తులు కూడా హరే కృష్ణ మహామంత్రాన్ని జపించడం ద్వారా శ్రీకృష్ణుని కృపను పొందగలరు. ఈ కలియుగంలో శ్రీకృష్ణుడు తన నామ రూపంలో అవతరించి వున్నారు. హరే కృష్ణ మహామంత్రాన్ని స్పష్టంగా ఉచ్చరించి శ్రద్ధగా వినడం ద్వారా హృదయంలోని కల్మషాలు తొలగి, భగవత్ప్రేమ పెంపొంది, ఆధ్యాత్మిక మార్గంలో పురోగమించగలము. ఈ రోజు భగవద్గీత, శ్రీమద్భాగవతం వంటి గ్రంథాల నుండి శ్రీకృష్ణుని లీలలు, ఉపదేశాలను పఠించడం పుణ్యప్రదం.

## జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా బి శ్రీనివాస్



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం రూరల్ మండలం మంగళ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్ కు జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా అవార్డుకు ఎంపికయ్యారు. పాఠశాల అభివృద్ధికి ఉత్తమ ఫలితాలు సాధనకు కృషిచేసిన ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్ ను ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా జిల్లా విద్యాశాఖ ప్రకటించింది గురుపూజోత్సవం సందర్భంగా శనివారం విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో వారికి పురస్కారాన్ని అందించనున్నారు మంగళ గూడెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్ కు ఉత్తమ ప్రధానోపాధ్యాయుల అవార్డు లభించడం పట్ల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు

# మహాదేవపూర్‌లో శ్రీనుబాబుకు ఘన స్వాగతం..!!

**- దుద్దిళ్ల శ్రీనుబాబుతో స్థానిక నేతల భేటీ**

**- పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తాం : కటకం అశోక్**

**- కాంగ్రెస్ నాయకత్వానికి కార్యకర్తలంతా అండగా నిలవాలి : ఓడేటి లక్ష్మారెడ్డి**



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా మహాదేవపూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. శ్రీనుబాబు మండల పర్యటన సందర్భంగా స్థానిక కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటకం అశోక్, సూరారం గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు ఓడేటి లక్ష్మారెడ్డి శ్రీనుబాబును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన పలు అంశాలపై శ్రీనుబాబుతో నాయకులు చర్చించారు. మహాదేవపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు గ్రామస్థాయి నుంచి పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేయాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. గ్రామాల్లో పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని చర్చించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, పార్టీ నాయకత్వం ఇచ్చే సూచనలు, ఆదేశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని నాయకులు పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం పెంచుకుని ఐక్యంగా పనిచేస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయంగా ముచ్చటించి పార్టీ పరిస్థితులు, గ్రామస్థాయిలో కార్యకలాపాలపై వివరాలు తెలుసుకున్నట్లు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తుపై పోరుబాట..

**కల్వకుర్తిలో భారీ ర్యాలీకి గోలి శ్రీనివాస్ రెడ్డి పిలుపు**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించాలని, యూత్ డిక్లరేషన్‌లో పేర్కొన్న హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ర్యాలీ చేపట్టనున్నారు. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమానికి పిలుపునిస్తూ.. విద్యార్థులు, యువత భవిష్యత్తుతో ముడిపడిన అంశాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చదువుకోవాలనే తపన ఉన్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందకపోవడం వల్ల వారి విద్యాభ్యాసంపై ప్రభావం పడుతోందని అన్నారు. మరోవైపు ఉద్యోగాల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు స్పష్టమైన భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు, విద్యార్థులకు విద్యా భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని గోలి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు విద్యార్థులు, యువత ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శనివారం ఉదయం 10 గంటలకు కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలో జరిగే భారీ ర్యాలీకి విద్యార్థులు, నిరుద్యోగ యువత, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఆపదలో ఆపన్నహస్తం.. ముకురాల కుటుంబానికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అండ

**తీవ్ర అనారోగ్యంతో మంచానికే పరిమితమైన నిరంజన్ కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక భరోసా**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. ముకురాల గ్రామానికి చెందిన సంకి నిరంజన్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమయ్యారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న నిరంజన్ అనారోగ్యానికి గురికావడంతో కుటుంబ ఆదాయం నిలిచిపోయి ఆర్థిక ఇబ్బందులు తీవ్రతరమయ్యాయి. కనీస అవసరాలను తీర్చుకోవడం కూడా కష్టంగా మారిన కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించారు. కుటుంబ జీవనోపాధికి అండగా నిలిచేందుకు ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో కుటుంబ సభ్యురాలు శివలీలకు అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆపద సమయంలో అందించిన ఈ ఆర్థిక సహాయం తమ కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చిందని నిరంజన్ భార్య శివలీలతో పాటు కుటుంబ సభ్యులు తెలిపారు. కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన అందించిన సహాయం పట్ల గ్రామస్తులు కూడా అభినందనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లయ్య, సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, శరత్, నరసింహ, కృష్ణయ్య, జంగయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# కొత్తకోట నూతన సీఐ, ఓడి రమేష్‌కు ఘన సన్మానం

**మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్**

**వనపర్తి సెప్టెంబర్ 4 క్రైమ్ మిర్రర్:** కొత్తకోట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీఐ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఓ.డి. రమేష్‌ను పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ యంత్రాంగానికి మున్సిపాలిటీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని మున్సిపల్ చైర్మన్ ఈ సందర్భంగా తెలిపారు,బాధ్యతలు స్వీకరించిన సీఐ ఓ.డి. రమేష్ మాట్లాడుతూ.. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరిస్తానని తెలిపారు. శాంతిభద్రతల నిర్వహణలో ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడు, మోతే రాములు, రాములు యాదవ్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ పాల్గొన్నారు.

# ముకుందా ...ముకుందా

**ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు**

**క్రైమ్ మిర్రర్, వేములపల్లి ప్రతినిధి:** నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని పలు గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. కృష్ణాష్టమి సందర్భంగా పలుచోట్ల ఉట్టి కొట్టే కార్యక్రమాలను నిర్వహించారు. యువకులు ఉత్సాహంగా పాల్గొని ఉట్టి కొట్టేందుకు పోటీపడ్డారు. కార్యక్రమాలను తిలకించేందుకు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చిన్నారులను తల్లిదండ్రులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలంకరించి వేడుకల్లో పాల్గొనడంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. పలు గ్రామాల్లో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, భక్తి గీతాలు నిర్వహించారు. శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# శ్రీకృష్ణోదయం పుస్తకావిష్కరణ



క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం: శ్రీకృష్ణుడి నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయని పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భోగా మహేష్ పంతులు తెలిపారు. సంస్థాన్ నారాయణపురం మండలం సిద్ధోనిగూడెం శివారులోని శ్రీ రాధా వేణుగోపాల స్వామి ప్రాచీన దేవాలయంలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఇమ్మడి నాగేష్ సంకలనం చేసిన శ్రీ కృష్ణోదయం పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించి ప్రసంగించారు. పరమాత్ముడు ధర్మసంస్థాపనార్థం యుగయుగాల్లో అవతరిస్తుంటాడని తెలిపారు. శ్రీకృష్ణుడు ధర్మరక్షణ కోసం అవతరించి ప్రజలకు భగవద్గీతను అందించారని వివరించారు. అందరూ భగవద్గీతను పాటించాలని అందులోని ధర్మసూత్రాన్ని గ్రహించి ఆచరించాలని సూచించారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మురళీకృష్ణ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆందోళన ఒత్తిడి లేని ప్రశాంత జీవనం కోసం ఆధ్యాత్మిక మార్గంలో పయనించాలన్నారు.శ్రీకృష్ణోదయం గ్రంథ సంకలన కర్త ఇమ్మడి నాగేష్ మాట్లాడుతూ, శ్రీకృష్ణుడి జన్మ వృత్తాంతాన్ని భగవద్గీత సారాన్ని ప్రజలు తెలుసుకునేందుకు ఈ గ్రంథాన్ని సంకలనం చేసినట్లు చెప్పారు. సిద్ధోని గూడెం గ్రామ సర్పంచి ముత్యాల అంజయ్య గ్రంథ సంకలన కర్త ఇమ్మడి నాగేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తోకల రామ్ రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవపూర్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు..!!

- ఆకట్టుకున్న ఉట్టి కొట్టే వేడుకలు

- పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించడంతో పాటు పలు చోట్ల ఉట్టి కొట్టే కార్యక్రమాలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువకులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని తిలకించేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. యువకులు ఉట్టిని కొట్టేందుకు పోటీపడగా, కేరింతలు, చప్పట్లతో పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి. కృష్ణాష్టమి వేడుకల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని తిలకించి నిర్వాహకులను అభినందించారు. శ్రీకృష్ణుడి బోధనలు, ధర్మం, న్యాయం, సత్యం పట్ల ఆయన చూపిన మార్గం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కృష్ణాష్టమి సందర్భంగా మహాదేవపూర్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు శ్రీకృష్ణుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకలు విజయవంతం కావడానికి నిర్వాహకులు, స్థానికులు సహకరించారు.



# మద్దూరులో అభివృద్ధి పనులను పరిశీలించిన ముఖ్యమంత్రి



నారాయణపేట ప్రతినిధి సెప్టెంబర్ 4,(క్రైమ్ మిర్రర్): నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూరు మండల కేంద్రంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. మద్దూరుకు చేరుకున్న ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ ప్రియాంక హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల భవన నిర్మాణ నమూనా చిత్రపటాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి, భవన నిర్మాణానికి కేటాయించిన స్థలం, నిర్మాణ విస్తీర్ణం, తరగతి గదులు, ప్రయోగశాలలు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 4 ఎకరాల స్థలంలోని 13,670 చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నట్లు ఈడబ్ల్యూఐడీసీ ఎం.డీ. గణపతిరెడ్డి ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం భవనం లోపల జరుగుతున్న నిర్మాణ పనులను ముఖ్యమంత్రి పరిశీలించారు. కళాశాల భవనం పక్కన ప్రధాన రహదారి వైపు ఉన్న అదనపు భూమిని సర్వే చేయించాలని, అది పట్టా భూమి అయితే కొనుగోలు చేసి కళాశాలకు విశాలమైన ప్రాంగణం, ప్రహరీ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రియాంకకు ముఖ్యమంత్రి సూచించారు. వచ్చే మార్చి నెలలోపు కళాశాల భవన నిర్మాణ పనులను పూర్తి చేసి, వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మద్దూరు ప్రాంతంలో చేపడుతున్న అన్ని అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

**గురుకుల బాలికల పాఠశాల నిర్మాణ పనుల పరిశీలన**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనుల పరిశీలన అనంతరం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి రోడ్డు మార్గంలో చింతల్ దిన్నే వైపు కొనసాగుతున్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల నిర్మాణ పనులను కూడా పరిశీలించారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో రాజీ ప్రతి పడవద్దని సూచించారు. పనులు నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే బాధ్యులపై చర్యలు తప్పవని ముఖ్యమంత్రి హెచ్చరించారు. అయితే గురుకుల పాఠశాల నిర్మాణానికి స్థలం ఇచ్చిన దాతలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ముఖ్యమంత్రి మద్దూరుకు చేరుకున్న సందర్భంగా పట్టణంలో అభిమానులు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శ్రీధర్, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీఆర్వో రాజేశ్వరి, మద్దూరు మున్సిపల్ చైర్పర్సన్ సరస్వతి, మద్దూరు మాజీ జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నర్సిములు, వీరేశ్ గౌడ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలపై హోరెత్తిన కడ్తాల్.. కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ సమరశంఖం

**మహిళలు, వృద్ధులు, వికలాంగుల సమస్యలపై 'వంటా వార్పు'..**

**రజిని సాయిచంద్, దశరథ్ నాయక్ తీవ్ర ఆగ్రహం**

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ శుక్రవారం కడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కదారి రామకృష్ణ ఆధ్వర్యంలో 'వంటా వార్పు' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ గిడ్డంగుల చైర్మన్ రజిని సాయిచంద్, కడ్తాల్ మాజీ జడ్పీటీసీ, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని విస్మరించిందని ఆరోపించారు. పేద కుటుంబాలకు అండగా నిలిచిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, గర్భిణులకు ఉపయోగపడిన కేసీఆర్ కిట్ వంటి పథకాలను నిర్వీర్యం చేశారని విమర్శించారు. కాలేజీ విద్యార్థినులకు ఉచిత స్కూటీలు ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. వృద్ధులు, వికలాంగులకు పెన్షన్లు పెంచుతామని చెప్పిన ప్రభుత్వం, ఉన్న పెన్షన్లను కూడా సకాలంలో అందించడంలో విఫలమైందని ఆరోపించారు. "మహిళలు, వృద్ధులు, వికలాంగుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి. లేకపోతే కడ్తాల్ గడ్డ నుంచే కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తాం" అని రజిని సాయిచంద్, జర్పుల దశరథ్ నాయక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కంబాల పరమేష్, మాజీ జడ్పీటీసీ విజిత రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్, సర్పంచులు శీను నాయక్, చిట్టి రమేష్, మాజీ సర్పంచులు లక్ష్మీనరసింహారెడ్డి, తులసిరామ్ నాయక్ తదితరులతో పాటు బీఆర్ఎస్ నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# శంకర్‌పల్లి వెజిటేబుల్ మార్కెట్‌లో డ్రీమ్ బ్యూటీ పార్లర్ ప్రారంభం




**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని వెజిటేబుల్ మార్కెట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రీమ్ బ్యూటీ పార్లర్‌ను మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్‌పర్సన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు డ్రీమ్ బ్యూటీ పార్లర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ప్రారంభించిన సంస్థ అభివృద్ధి చెందుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాసెట్టి చంద్రమోహన్, శంకర్‌పల్లి మున్సిపల్ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# విడం సాయి కిషోర్ జన్మదిన సందర్భంగా

**సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి కి ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటాని బహుకరించిన -సాయి**

**క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు విడం సాయి కిషోర్ నేత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల లింగస్వామి పాల్గొని విడం సాయి కిషోర్ నేతకి శాలువా కప్పి సన్మానం చేసి పుట్టినరోజు సందర్భంగా విడం సాయి కిషోర్ నేతకి నారాయణపురం గ్రామపంచాయతీ కార్యాలయంలొ పద్మశాలి తెలంగాణ స్వాతంత్ర సమరయోధుడు,ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటాన్ని బహుకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు చిలుకూరి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ కోన్రెడ్డి నరసింహ,కారోబార్ పున్నం యాదగిరి,వార్డు సభ్యులు సురపల్లి వెంకటేశం,సింగం భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,దూసరి వెంకటేశం గౌడ్,రిపోర్టర్ సింగం కృష్ణ,గునిగంటి రాజు గౌడ్,నీళ్ల శంకర్,మారగోని శంకర్ గౌడ్,బానోతు కిరణ్ నాయక్,కర్నాటి నవీన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.




# గోపాలుడి పండుగకు పల్లె పరవశం..!!

**- శివాకేశవాలయంలో భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు**

**- రాధాకృష్ణుల వేషధారణలో చిన్నారుల సందడి**

**- ఉట్టి కొట్టడంలో యువత ఉత్సాహం**





**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని శ్రీ శివాకేశవాలయంలో కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వంగళ సత్యనారాయణ చార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఆలయం నుంచి గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా శ్రీకృష్ణుడి ఊరేగింపు నిర్వహించారు. భక్తులు భజనలు, కీర్తనలతో సందడి చేస్తూ శ్రీకృష్ణ నామస్మరణ చేయడంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. చిన్నారులు, మహిళలు, యువత ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యువకులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని ఉట్టిని కొట్టేందుకు ప్రయత్నించగా, గ్రామస్తులు, భక్తులు కేరింతలు కొడుతూ వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. అలాగే చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణలో ముస్తాబై వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. చిన్నారుల అందమైన వేషధారణలు, వారి హావభావాలు భక్తులను, గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రాధాకృష్ణుల వేషాల్లో చిన్నారులను చూసి తల్లిదండ్రులు, పెద్దలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అర్చకులు వంగళ సత్యనారాయణ చార్యులు మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం భక్తులకు ఎంతో పవిత్రమైనదని, శ్రీకృష్ణుని లీలలను స్మరించుకుంటూ భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీకృష్ణ పరమాత్మను ప్రార్థించినట్లు పేర్కొన్నారు. వేడుకల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కృష్ణాష్టమి వేడుకలను విజయవంతం చేశారు.

# దేశాన్ని అవమానించి, అస్థిరపరిచే వాళ్ళు దేశభక్తులా?

**ముఖ్యమంత్రి వ్యాఖ్యలు విచారకరం.**

**బిజెపి రాష్ట్ర నాయకులు మర్రిపెల్లి సత్యమ్.**



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** దేశభక్తిలో ప్రధాని మోదీ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కంటే అసదుద్దీన్, అక్బరుద్దీన్ సోదరులు ముందుంటారని వారి దేశభక్తిని శంకించాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని ముఖ్యమంత్రి హోదాలో దేశ ప్రధాని మోదీ కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు అమిత్ షా గారిని తక్కువ చేసి మాట్లాడటం సిగ్గుచేటని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. పెగడపెల్లి మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరులసమావేశంలో మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అంటేనే ముస్లింల పార్టీ అని ముస్లింలు అంటేనే కాంగ్రెస్ పార్టీ అని మరోసారి రుజువు చేశారని అన్నారు. అసదుద్దీన్ ఓవైసీ పార్లమెంటు సభ్యునిగా ప్రమాణం చేసి పార్లమెంటు సాక్షిగా జై పాలస్తీనా అని రానున్న రోజుల్లో మోదీ హిమాలయాలకు పోతే యోగి మఠానికి పోతే వంద కోట్ల హిందువులకు చెప్పుకోవడానికి దిక్కెవరు అని ప్రశ్నిస్తే 15 నిమిషాలు టైం ఇస్తే హిందువులను నరికి చంపుతాం ఊచకోత కోస్తాం అని బహిరంగ వేదికల మీద మాట్లాడిన ఓవైసీ సోదరులకు ముఖ్యమంత్రి దేశభక్తులు అని కితాబు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. హిందూ దేవి దేవతలను హిందువుల పండుగలను ఆచార సాంప్రదాయాలను గౌరవించని వారిని దేశభక్తులతో పోల్చడం కేవలం ముస్లిం వర్గం సంతుష్టికరణ కోసమేనని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రులుగా పనిచేసిన చంద్రబాబు నాయుడు,వైయస్ రాజశేఖర్ రెడ్డి, రోశయ్యలను తెలంగాణ ముఖ్యమంత్రిగా పని చేసిన కేసిఆర్ తో సహా ఎవరు ముఖ్యమంత్రిగా ఉన్న మా కాళ్ళ ముందు మోకరిల్లాల్సిందేనని ఓవైసీ సోదరులు చేసిన వ్యాఖ్యలు ముఖ్యమంత్రికి వినసొంపుగా ఉన్నాయని అన్నారు. ఓవైసీ సోదరులు చేసిన వ్యాఖ్యలు ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలకు నూరు శాతం సరిపోయాయని అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికై చట్టసభల్లో చేసిన చట్టాలను అందరూ గౌరవించి దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని కానీ దానికి భిన్నంగా ఓవైసీ సోదరులు ఇటీవల చేసిన వందేమాతరం చట్టాన్ని మేము గౌరవించమని బాహాటంగా ప్రకటించిన వారు ముఖ్యమంత్రికి దేశభక్తులుగా కనబడడం తెలంగాణ ప్రజల దురదృష్టం అని అన్నారు. కూలీ పని చేసి పైసా పైసా కూడా పెట్టి ఇండ్లు కట్టుకున్న పేదలు ముఖ్యమంత్రికి కబ్జాదారులుగా దేశద్రోహులుగా కనిపిస్తున్నారు కానీ సల్కం చెరువును కబ్జా చేసి ప్రభుత్వ ఆస్తులు దోచుకుని అక్రమంగా ఫాతిమా కాలేజ్ కట్టిన ఓవైసీ సోదరులను దేశభక్తులతో పోల్చడం తెలంగాణ ప్రజలను అవమానించడమేనని అన్నారు. బిజెపి గుజరాత్ కు గులాంలు అన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు గులాంలా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎంఐఎం పార్టీ నాయకులు త్రివిధ దళాలు జరిపిన యుద్ధాన్ని అవమానించేలా యుద్ధం జరగలేదని సర్జికల్ స్ట్రైక్ అంత డొల్ల అని ప్రచారం చేసిన కాంగ్రెస్ ఎంఐఎం పార్టీలు దేశ భక్తి గురించి మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య మాజీ మండల అధ్యక్షుడు గంగుల కొమురెల్లి తాడగొండ శ్రీనివాస్,అంజన్న వనపర్తి లక్ష్మీనారాయణ,పరశురామ్ తదితరులు పాల్గొన్నారు..



## కృష్ణమయమైన ముత్తంగి కృష్ణవేణి టాలెంట్ స్కూల్

**చిన్ని కృష్ణులు, రాధమ్మల వేషధారణతో అలరించిన విద్యార్థులు**

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 4:** జీహెచ్ఎంసీ పరిధిలోని ముత్తంగి కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం చిన్నారుల కృష్ణ, రాధ వేషధారణలతో కళకళలాడింది. విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకోగా, చిన్నారుల సందడితో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి. హెచ్. రాజేష్ మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడి బోధనలు, ధర్మం, సత్యం, ప్రేమ, కరుణ వంటి గొప్ప విలువలను విద్యార్థులు తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. పండుగలు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా చిన్నారులకు మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలపై అవగాహన కల్పించే వేదికలుగా నిలుస్తాయని అన్నారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉపాధ్యాయులు చిన్నారులను ప్రోత్సహిస్తూ వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మాష్టమి వేడుకలను విజయవంతం చేశారు.

## ముదిరాజుల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు కొరివి కృష్ణస్వామి

**జహీరాబాద్‌లో ఘనంగా తొలి మేయర్ జయంతి వేడుకలు**

**జహీరాబాద్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 04:** హైదరాబాద్ తొలి మేయర్, ముదిరాజుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకలను ముదిరాజ్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. తాలూకా, పట్టణ ముదిరాజ్ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాలూకా ముదిరాజ్ అధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ.. కొరివి కృష్ణస్వామి తన జీవితాన్ని ముదిరాజుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి అంకితం చేశారని కొనియాడారు. పట్టణ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ.. ఉన్నత విద్యను అభ్యసించి పత్రికా సంపాదకుడిగా కూడా ముదిరాజుల ఎదుగుదలకు కృషి చేశారని గుర్తుచేశారు. పట్లోల గోపాల్ మాట్లాడుతూ.. ప్రతి ముదిరాజ్ బిడ్డ విద్యావంతులుగా ఎదిగి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. హోతి కె. అధ్యక్షులు బోయిని అడివన్న మాట్లాడుతూ కొరివి కృష్ణస్వామి సంఘానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘాల నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కష్టాలను దాటి.. డాక్టర్ కల వైపు అడుగులేసిన గుంటుక మహాలక్ష్మి..!

**నీట్ రీ-ఎగ్జామ్‌లో సత్తా చాటిన మహాలక్ష్మి**

**గుంటుక మహాలక్ష్మికి అభినందనల వెల్లువ**

**చదువుల్లో రాణిస్తున్న దళిత పుత్రిక**





మునుగోడు క్రైమ్ మిర్రర్(సెప్టెంబర్ 04) : మునుగోడు మండలం సింగారం గ్రామానికి చెందిన గుంటుక మహాలక్ష్మి తన పట్టుదలతో ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. 2025లో నీట్‌లో 352 మార్కులు సాధించి కామినేని మెడికల్ కాలేజీలో డెంటల్ సీటు పొందినప్పటికీ, ఎంబీబీఎస్ చదవాలనే లక్ష్యంతో ఆ సీటును వదులుకున్నారు. లాంగ్‌టర్మ్ కోచింగ్ తీసుకుని మరో ఏడాది కష్టపడి 2026 జూన్ 23న నిర్వహించిన నీట్ రీ-ఎగ్జామ్‌కు హాజరయ్యారు. జూలై 16న విడుదలైన నీట్ ఫలితాల్లో ఆల్ ఇండియా ర్యాంక్ 1,04,912, తెలంగాణ రాష్ట్ర మెరిట్‌లో 1,444వ ర్యాంక్, రాజ-3 కేటగిరీలో 46వ ర్యాంక్ సాధించి నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు పొందారు. చిన్నప్పటినుంచే విద్యలో చక్కటి ప్రతిభ కనబరిచిన మహాలక్ష్మి 10వ తరగతిలో 92.20 శాతం, ఇంటర్‌లో 97.30 శాతం మార్కులు సాధించారు. మహాలక్ష్మి తండ్రి గుంటుక వెంకటేశం నాంపల్లి మండలంలో ఏపీఓగా, తల్లి అలివేలు నల్గొండ డీఆర్‌డీఏలో సీఆర్‌పీగా విధులు నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో లక్ష్యాన్ని సాధించిన మహాలక్ష్మిని నానమ్మ గుంటుక సత్తమ్మ, గ్రామ సర్పంచ్ కుంభం అండాలు, ఉప సర్పంచ్ ఉప్పునూతల వెంకటేశ్వర్లు, చండూరు మార్కెట్ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, అదేవిధంగా గ్రామ పెద్దలు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఇండ్ల నాగరాజు, సీనియర్ జర్నలిస్ట్ పోగుల ప్రకాష్, యువకులు, విద్యార్థులు, గ్రామస్తులు మహాలక్ష్మిని అభినందించారు. డెంటల్ సీటును వదులుకుని.. ఎంబీబీఎస్ కోసం మరో ఏడాది శ్రమించి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించడం మహాలక్ష్మి పట్టుదలకు నిదర్శనమని గ్రామస్తులు కొనియాడారు.

# కేసీఆర్ నగర్‌కు మౌలిక వసతులు కల్పించాలి: వెన్నవరం ఆదర్శ్ రెడ్డి

**కేసీఆర్ నగర్ వాసులకు నోటీసులు కాదు నిధులు ఇవ్వాలని డిమాండ్**

**కేసీఆర్ నగర్ సమస్యల గురించి అసెంబ్లీలో మాట్లాడుతా: జిఎంఆర్**



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 04:** కేసీఆర్ నగర్ ఫేజ్--1, 2, 3లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన చేపట్టారు. తెల్లాపూర్ డివిజన్ కొల్లూరు కేసీఆర్ నగర్ ఫేజ్--2 మెయిన్ గేట్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. "ప్రజలకు నోటీసులు ఇవ్వడం కాదు.. ముందుగా రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం వంటి కనీస సౌకర్యాలు కల్పించాలి" అని ఆదర్శ్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిరు వ్యాపారుల ఉపాధికి ఇబ్బంది కలిగించకుండా "మా దుకాణాలు మాకే" సమస్యను పరిష్కరించాలని కోరారు. కేసీఆర్ నగర్‌లో పాఠశాల, జూనియర్ కళాశాల, అంగన్వాడీ కేంద్రాలు, 200 పడకల ఆసుపత్రి, రైతు బజార్, బస్ భవన్, స్మశాన వాటిక వంటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ఎస్టీపీ నిర్వహణ బాధ్యతను ప్రభుత్వమే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ నగర్ సమస్యలను అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలపై ఉన్న వాటర్ బిల్లుల భారాన్ని మాఫీ చేయించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. "సమస్యలు పరిష్కరించకపోతే.. ప్రజల తరఫున బీఆర్‌ఎస్ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుంది" అని ఆదర్శ్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, చిరు వ్యాపారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మునుగోడులో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజలు**

**మునుగోడు (క్రైమ్ మిర్రర్):** మునుగోడు మండల కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై, శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని, స్వామివారి ఆశీస్సులు పొందారు. పూజల అనంతరం, చిన్నారుల కోలాహలం, భక్తుల జయజయధ్వనుల నడుమ సర్పంచ్ దంపతులు సాంప్రదాయక ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు, శ్రీకృష్ణుని అనుగ్రహంతో గ్రామంలో అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. చిన్నారులను ప్రోత్సహించేందుకు అయితగొని విజయ్ గౌడ్ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు సాగర్ల లింగస్వామి, కర్నాటి మల్లయ్య, కర్నాటి స్వామి, మిరియాల వెంకన్న, చాపల శ్రీను, సాగర్ల శ్రీను, అబ్బనగొని బాలకృష్ణ, యాసరానీ రాములు, నారగోని జగన్, సింగం కృష్ణయ్య, గోలి కేశవులు, బొడ్డు నాగరాజు గౌడ్, వై. శ్రీనులతో ప్రజాప్రతినిధులు, యాదవ సంఘం సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.





# పటాన్‌చెరులో కన్నుల పండుగగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

కృష్ణ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు.. భక్తులతో కిటకిటలాడిన పటాన్‌చెరు

ప్రత్యేక పూజలతో సందడిగా ఉత్సవాలు.. భక్తిశ్రద్ధలతో పాల్గొన్న నాయకులు

బీరంగూడలో ఘనంగా 39వ శ్రీకృష్ణాష్టమి వేడుకలు

వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు..

నియోజకవర్గ వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ.. భక్తులతో మమేకమైన ఆదర్శ్ రెడ్డి

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 04:** పటాన్‌చెరు పట్టణంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో, కన్నుల పండువగా జరిగాయి. శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయ ప్రాంగణం శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగగా, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్ రెడ్డి, రామచంద్రాపురం మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు పొందిన అనంతరం ప్రజలకు శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణుడి బాల్యలీలలు, ధర్మబోధనలు, భగవద్గీత సందేశం నేటి సమాజానికి కూడా ఎంతో విలువైన మార్గదర్శకాలని నాయకులు పేర్కొన్నారు. శ్రీకృష్ణుడి బోధనలను ఆచరించడం ద్వారా ధర్మం, న్యాయం, సత్యం పట్ల సమాజంలో మరింత చైతన్యం పెంపొందుతుందని తెలిపారు.




### బీరంగూడలో 39వ కృష్ణాష్టమి ఉత్సవాలు

అనంతరం పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి బీరంగూడ ఆలయంలో నిర్వహించిన 39వ శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తులతో కలిసి కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకలకు ఆదర్శ్ రెడ్డి హాజరై భక్తులతో మమేకమయ్యారు. దీంతో ఆయా ప్రాంతాల్లో పండుగ సందడి మరింత ఉత్సాహంగా కనిపించింది. వేడుకల సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడగా, కృష్ణ నామస్మరణ, భక్తిగీతాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. చిన్నారులు, మహిళలు, యువతతో పాటు వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుడిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

### యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉట్టి కార్యక్రమము

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణంలోని కనకదుర్గ దేవాలయ పరిధిలో లో కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పెద్ద గొల్ల జడల ఆది మల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉట్లు కొట్టే కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమం స్థానిక యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో చిన్నారులు కృష్ణ వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. ఈ ఉత్సవాల్లో మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్ పాల్గొని ఉట్టిని లాగి వేడుకను ప్రారంభించారు. అనంతరం కృష్ణుని జీవితం అందరికీ ఆదర్శనీయమని ఇలాంటి సాంప్రదాయ ఉత్సవాలు మన సంస్కృతిని కాపాడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, యాదవ సంఘం నాయకులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తులకు అనంతరం ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెండే సైదులు, ఏర్పుల స్వామి,సాగర్ల గోవర్ధన్,గుండెబోయిన సైదులు,ఏర్పుల పరమేష్,బెల్లి సత్తయ్య,ఆగు అశోక్, కాలిన శ్రీశైలం,ఏళ్ల చంద్రశేఖర్,ఏళ్ల మల్లేష్,పావిరాల మల్లేష్

# పోరుయాత్రతో అర్హులకు తక్షణమే పింఛన్లు మంజూరు చేయాలంటు భారీ ర్యాలీ

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన పోరుయాత్రలో భాగంగా మూడవ రోజు వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలకు పింఛన్లు అందించాలని డిమాండ్ చేస్తూ బడంగ్‌పేట్ సర్కిల్‌లో బడంగ్పేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం రాజీవ్ గృహకల్ప రచ్చబండ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి, వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది. పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం వెంటనే పింఛన్లు మంజూరు చేసి, వారి కుటుంబాలకు అండగా నిలవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ, పేదలు, వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. ఈ ర్యాలీలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, మహిళలు, వికలాంగులు, వృద్ధులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.




# శ్రావణ మాసం కృష్ణా అష్టమి సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** శ్రావణ మాసం, కృష్ణా అష్టమి శుక్రవారం అష్టమి పర్వదినం పురస్కరించుకొని రామంతపూర్ ప్రాంతానికి చెందిన ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త ఉప్పల శ్రీనివాస్ దంపతులు ఆధ్వర్యంలో శ్రావణ మాసం శుక్రవారం కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని మహిళలకు అమ్మవారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బొమ్మరెడ్డిగూడెంకు ఆర్టీసీ బస్సు..

### ప్రజలకు ప్రయాణ కష్టాలు దూరం

### సర్పంచ్‌లు జైపాల్ నాయక్, కవిత సేనాపతి చేతుల మీదుగా బస్సు ప్రారంభం

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 04: చౌటకూర్ మండలం బొమ్మరెడ్డిగూడెం, పుల్కల్ మండల పరిధిలోని పలు తండాలు, గ్రామాల ప్రజల రవాణా ఇబ్బందులకు పరిష్కారం లభించింది. గ్రామపంచాయతీ పాలకవర్గాల విజ్ఞప్తి మేరకు ఆర్టీసీ అధికారులు నూతన బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. జోగిపేట నుంచి లక్ష్మీసాగర్, బొమ్మరెడ్డిగూడెం మీదుగా సంగారెడ్డికి, తిరిగి సంగారెడ్డి నుంచి చౌటకూర్, బొమ్మరెడ్డిగూడెం, లక్ష్మీసాగర్ మీదుగా జోగిపేటకు ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సు రాకపోకలు సాగనున్నాయి. దీంతో విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, గ్రామీణ ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడనుంది. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శుక్రవారం బస్సుకు పూజలు నిర్వహించి, బొమ్మరెడ్డిగూడెం సర్పంచ్ జైపాల్ నాయక్, హన్య నాయక్ తండా సర్పంచ్ కవిత సేనాపతి బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఆర్ఎం, డీఎంలకు గ్రామపంచాయతీ పాలకవర్గాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. బస్సు సౌకర్యం కోసం అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి సమస్యను తీసుకెళ్లామని, స్పందించి సర్వీసు ఏర్పాటు చేయడం సంతోషకరమని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజనీ గోపాల్, ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, ప్రజలు పాల్గొన్నారు.

